8.03.2005

## 25 పైసల నాణేలు ఎప్పటిలాగే చెలామణీలో ఉంటాయి
## రిజర్వ్ బ్యాంకు వివరణ

25 పైసల నాణేల చెలామణీని వివిధ దుకాణాలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ శాఖలు సైతం తిరస్కరిస్తున్నట్లు బ్యాంకుకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. వాణిజ్య, వ్యాపార వర్గాల్లో 25 పైసల నాణేల చలామణీలో ఎంత మాత్రం లేవని, అవి చెల్లవనే తప్పుడు అభిప్రాయం ఉందని బ్యాంకు గమనించింది. ఇటువంటి వార్తలు పూర్తిగా నిరాధారమైనవనీ, ప్రజల సౌకర్యం కోసం ఈ చిల్లర నాణేలు అందుబాటులో ఉన్నాయని, వాటికి చట్టబద్ధద ఉందని ఇందుమూలంగా బ్యాంకు ఇందుమూలంగా తెలియచేస్తోంది.

కనుక సంబంధిత ప్రజా బాహుళ్యం నిస్సంకోచంగా 25పై॥, 50పై॥ నాణేలను గతంలో లాగే తమ లావాదేవీల సర్దుబాటు కోసం ఈ వినియోగించుకోవచ్చును.

**జి. గురురాజ్**
డిప్యూటీ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2005 - 2006/537